నేడు జిల్లాకు రానున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కామారెడ్డి టౌన్, జనవరి 5: రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకం-సాంస్కృతికం, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం కామారెడ్డి జిల్లాకు రానున్నట్లు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు జుక్కల్ మండలంలోని జగన్నాథ్‌పల్లి చేరుకొని కౌలాస్‌కోటను సందర్శిస్తారు. అనంతరం పిట్లం మండలంలోని కుర్తిలో జరిగే ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని నిజామాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు. తిరిగి మధ్యాహ్నం బాన్సువాడకు చేరుకుంటారు.



చిగురిస్తున్న.. ఆశలు!

- జిల్లాలో 1,151 టీచర్ పోస్టులు ఖాళీ
- భర్తీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇది వరకే విద్యాశాఖపై సమీక్షించిన సీఎం
- కసరత్తు ప్రారంభించిన విద్యాశాఖ
- టెట్‌పై స్పష్టతకు అభ్యర్థుల ఎదురుచూపులు

కామారెడ్డి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటనతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇదివరకే విద్యాశాఖపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించి మూతపడిన బడులను తెరిపిస్తామని ప్రతీ పంచాయతీలో ఖచ్చితంగా సర్కార్ బడులు ఉండాలని అందుకు అనుగుణంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామని ప్రకటించారు. దీంతో పాటు విద్యాశాఖలోని ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలోనే విద్యాశాఖ అధికారులు జిల్లాల వారీగా ఖాళీల వివరాలు సేకరించారు. అయితే టెట్‌పై స్పష్టత లేకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. టెట్ నిర్వహించిన తర్వాత డీఎస్సీ వేస్తారా..? టెట్‌తో సంబంధం లేకుండా డీఎస్సీ నిర్వహిస్తారా అనేది తేలాల్సి ఉంది. గతంలో రెండుమార్లు తెలంగాణ ప్రభుత్వం టీచర్ ఎలిజిబుల్ టెస్ట్(టెట్) నిర్వహించింది. డీఎస్సీ నిర్వహిస్తే నిరుద్యోగ అభ్యర్థులతో పాటు సర్కారు బడుల్లో చదివే పేద విద్యార్థులకు మేలు జరగనుంది.

ఉమ్మడి జిల్లాల ఆధారంగానే ఉపాధ్యాయ నియామక ప్రక్రియ

ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పాత జిల్లాల ప్రకారమే ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి. 2017లో నిర్వహించిన టీఆర్‌టీ కూడా ఉమ్మడి జిల్లాల పరిధిలోనే భర్తీ చేశారు. విద్యాశాఖ అధికారులు ఉన్నతాధికారులకు ఖాళీల వివరాలు నివేదించినట్లు తెలుస్తోంది. కొత్త మండలాలు ఏర్పడినప్పటికీ పాత మండలాల ప్రకారమే ఖాళీల వివరాలు గతంలో సేకరించారు. అయితే 70 శాతం పదోన్నతుల ద్వారా 30 శాతం నియామకం ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుంది. కొన్ని పాఠశాల్లో విద్యార్థులు ఉంటే ఉపాధ్యాయులు లేరు, ఉపాధ్యాయులు ఉన్నచోట విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. దీంతో రేషనలైజేషన్ చేసే అవకాశాలు కూడా లేకపోలేదని తెలుస్తోంది.

జిల్లాలో 1,151 టీచర్ పోస్టుల ఖాళీలు

కామారెడ్డి జిల్లాలో 1,151 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాకు మొత్తం మంజూరైన ఉపాధ్యాయుల పోస్టులు 4,928 కాగా ఇందులో 3,777 మంది ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన 1,151 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో జీహెచ్‌ఎం గ్రేడ్ 3 పోస్టులు 114 ఖాళీగా ఉండగా, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం 103, స్కూల్ అసిస్టెంట్(గణితం-38, భౌతికశాస్త్రం-21, బయో సైన్స్-68, సాంఘిక శాస్త్రం-140, ఇంగ్లీషు-39, పీఈటీలు-9, తెలుగు-32, హిందీ-29, ఉర్దూ-4, మరాఠి-1), తెలుగు పండిత్-15, ఎస్‌జీటీ పోస్టులు 478, పీఈటీ-8, ఎల్‌పీ హిందీ-37, ఎల్‌పీ ఉర్దు-1, ఎల్‌పీ మరాఠి-3, ఇతర విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులు-6 ఉన్నాయి. ఇందులో ఒక ఎస్‌జీటీకి సంబంధించిన పోస్టులు మినహా మిగిలిన అన్ని పోస్టులను ప్రమోషన్ల ద్వారా నింపగా మిగిలిన వాటిని భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది.

టెట్ నిర్వహిస్తారా..?

గత సంవత్సరం టీచర్ ఎలిజబుల్ టెస్ట్(టెట్) నిర్వహించారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల ప్రమోషన్లలో సైతం టెట్ ఉండాలని నిబంధన ఉండడంతో వారితో పాటు డీఈడీ, బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు టెట్ పరీక్ష కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్‌సీఆర్‌టీ ప్రకారం ఉపాధ్యాయ అర్హత పరీక్ష రాసినవారే డీఎస్సీకి అర్హులు. గతంలో టెట్ రాసిన వారికి ఏడేళ్ల వరకు మాత్రమే వర్తించనుంది. గత ప్రభుత్వం డీఎస్సీ నిర్వహిస్తామంటూ ఊరించి ఉసూరుమనిపించేందే తప్ప భర్తీ ప్రక్రియ చేపట్టలేదని దీంతో టెట్ రాసిన వారిలో పలువురు సమయం అయిపోయిందని దీంతో నూతన ప్రభుత్వం టెట్ నిర్వహిస్తుందా.. లేదా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ విషయంలో నిరుద్యోగ అభ్యర్థుల్లో చర్చ జరుగుతోంది. ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ చేస్తారనే నేపథ్యంలో వారికి తీపి కబురు అందినా టెట్ విషయంలో మాత్రం సందిగ్ధత తొలగడం లేదు. ఏదేమైనా ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనతో చాలా మంది నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తాయి.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

రోడ్డు ప్రమాదాలను నివారించాలి

కామారెడ్డి టౌన్, జనవరి 5: జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రోడ్డు భద్రతపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ అంగవైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రతీ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డపై కేజీవీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారుల పక్కన ఉన్న గ్రామాల్లో పోలీసు కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఫస్ట్ రెస్పాండర్‌గా ఉండేందుకు జాతీయ రహదారుల పక్కల ఉంటే పెట్రోల్ బంకులు, దాబాల్లో పని చేసే వారికి, యువతకు ప్రథమ చికిత్సను సీపీఆర్‌పై అవగాహన కలిగించాలన్నారు. జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సీఎస్.రావు, డీఎస్పీ ప్రకాష్, ఆర్అండ్‌బీ డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, ఆర్‌టీఓ వాణి, డీఎంహెచ్‌వో లక్ష్మణ్‌సింగ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మీ, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ మురళీ, ఆర్‌టీసీ డిపో మేనేజర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ప్రజాపాలన సదస్సులు

- అధికారులకు అధిక సంఖ్యలో అందుతున్న దరఖాస్తులు
- ఇప్పటి వరకు వచ్చినవి 2.56 లక్షల దరఖాస్తులు

కామారెడ్డి టౌన్, జనవరి 5: అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీ పథకాలను అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రజాపాలన సభలను నిర్వహిస్తోంది. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో జరుగుతున్న ఈ కార్యక్రమం శనివారంతో ముగియనుంది. గత నెల 28న ప్రారంభమైన ఈ సభలు గత నెల 31, ఈనెల 1వ తేదీన మినహాయిస్తే మిగిలిన రోజుల్లో జిల్లా ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల్లో మొత్తం 526 గ్రామ పంచాయతీలు మూడు మున్సిపాలిటీల్లోని ఆయా వార్డుల్లో ఇప్పటి వరకు 2,56,472 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కామారెడ్డి డివిజన్ పరిధిలో 1,19,779, ఎల్లారెడ్డిలో 42,625, బాన్సువాడ డివిజన్‌లలో 94,068 దరఖాస్తులు రావడం జరిగింది. శుక్రవారం ఒకేరోజు జిల్లా వ్యాప్తంగా 41,134 దరఖాస్తులు రాగా కామారెడ్డి డివిజన్‌లో 28,679, ఎల్లారెడ్డి డివిజన్‌లో 4,473 బాన్సువాడ డివిజన్‌లో 7,982 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో జరుగుతున్న ఈ ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యేలు మదన్‌మోహన్‌రావు, లక్ష్మీకాంతరావుతో పాటు కలెక్టర్ పరిశీలించారు. నేడు చివరిరోజు కావడంతో దరఖాస్తులు భారీగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశామని ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను కంప్యూటరీకరణ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు.

ఆన్‌లైన్ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్

ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తేనున్నారు. పంచాయతీ, పట్టణంలో వార్డు స్థాయిలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రత్యేక నెంబర్ కేటాయించి ఏ రోజుకారోజు ఉన్నతాధికారులకు పంపిస్తున్నారు. వీటన్నింటిని పొందుపరిచేందుకు ప్రభుత్వ స్థాయిలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది. ప్రతీ దరఖాస్తుకు ఒక సంఖ్యను కేటాయించి ఆ తర్వాత విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు సమాచారం.

మంత్రి ఆదేశాలతో.. కదిలిన అధికారులు!

- పదేళ్ల ఇసుక దోపిడీపై అధికారుల ఉమ్మడి విచారణ
- మంజీరా నదిలో జీపీఎస్ సహాయంతో పరిశీలన

బీర్కూర్, జనవరి 5 : కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం ఎట్టకేలకు కదిలింది. బీర్కూర్ శివారులోని మంజీరా నదిలో గత పదేళ్ల కాలంలో జరిగిన ఇసుక దోపిడీపై శుక్రవారం జిల్లా స్థాయి అధికారులు ఉమ్మడి విచారణ ప్రారంభించారు. బీర్కూర్ శివారులోని మంజీరా నదిలో గత పాలకులు చెక్‌డ్యామ్ నిర్మాణం పేరిట ఒక వైపు, ఆరు ఇసుక క్వారీల పేరిట మరో వైపు పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ చేశారని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో మంత్రి వెంటనే స్పందించారు. ఇసుక దోపిడీపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్ సంబంధిత అధికారులకు బీర్కూర్ మంజీరా నదిలో ఇసుక తవ్వకాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదిక అందించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం గనుల శాఖ ఏడీ క్రాంతికుమార్, భూగర్భ శాఖ ఏడీ సతీష్, ల్యాండ్ సర్వే రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, ఆర్డీవో భుజంగరావు బీర్కూర్‌కు విచ్చేశారు. పోలీసుల భద్రత మధ్య బీర్కూర్ గ్రామ శివారులోని మంజీరా నదిలోకి ప్రవేశించారు. మొదట చెక్‌డ్యామ్ నిర్మాణ పనుల వద్దకు చేరుకుని చెక్ డ్యామ్ నిర్మాణంలో భాగంగా చేపట్టిన ఇసుక తవ్వకాలను, చెక్ డ్యామ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడే ఉన్న టిప్పర్లు, జేసీబీలు, ఇసుక, కంకర నిల్వలు, రెడీమిక్స్ ప్లాంట్‌లను పరిశీలించి అనంతరం పంచనామా నిర్వహించారు. చెక్ డ్యామ్ నిర్మాణంలో భాగంగా వెలికితీసిన ఇసుక ఎక్కడ అని అధికారులు కాంట్రాక్టర్‌ను ప్రశ్నించగా, వర్షాకాలంలో కురిసిన వర్షాలకు వరదలు వచ్చి కొట్టుకుపోయిందని సదరు కాంట్రాక్టర్ బదులు ఇచ్చారు. అయితే కాంట్రాక్టర్ ఏది చెబితే అవే వివరాలను అధికారులు నమోదు చేసుకున్నారు. అధికారులు తమ కారులో కాకుండా కాంట్రాక్టర్ కారులోనే కూర్చోని తిరగడం అక్కడ ఉన్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. అధికారులు సదరు కాంట్రాక్టర్‌తో ఏకాంతంగా మాట్లాడటం పలు అనుమానాలకు తావిచ్చింది. అనంతరం అధికారులు బీర్కూర్ మంజీరాలోని ఆరు ఇసుక క్వారీలను సందర్శించి ఇసుక తవ్వకాలను పరిశీలించారు. ఇసుక క్వారీలకు అనుమతి ఇవ్వక ముందు మంజీరా నది ఎంత మేర ఇసుక నిల్వలు ఉండేవో గతంలో అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలించారు. ఇసుక తవ్వకాలు ఎంత మేర జరిపారో జీపీఎస్ సహాయంతో పరిశీలించారు. ఇసుక తవ్వకాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని అధికారులు తెలిపారు.

ఇసుక దోపిడీపై పకడ్బందీగా విచారణ చేపట్టాలి

- కాంగ్రెస్ నాయకుల డిమాండ్

బీర్కూర్ మంజీరా నదిలో చెక్‌డ్యామ్ పేరిట, ఆరు ఇసుక క్వారీల పేరిట గత పదేళ్లలో పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ జరిగిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం అధికారులు విచారణ చేపడుతున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మంజీరా నదికి చేరుకుని అధికారులతో మాట్లాడారు. ఇసుక దోపిడీపై పకడ్బందీగా విచారణ చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు అధికారులను కోరారు. కాంగ్రెస్ నాయకులు బస్వరాజ్ పటేల్, చందు, అధికారులతో కలిసి విచారణలో పాల్గొన్నారు.

బాలికలకు భరోసా

- పాఠశాలల్లో సాధికారత సంఘాల ఏర్పాటుకు కసరత్తు
- బాలికల్లో ఆత్మస్థైర్యం నింపడమే లక్ష్యంగా ముందుకు
- ఎవరైనా వేధింపులకు గురైతే తక్షణమే స్పందించనున్న కమిటీలు

కామారెడ్డి టౌన్, జనవరి 5: ఇటీవల బాలికలపై పలుచోట్ల జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఎక్కువవడంతో వారి భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలికలు తిరిగొచ్చే వరకు తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంటోంది. ఇలాంటి సమయంలో బాలికల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. పాఠశాలల వారిగా బాలికల సాధికారత సంఘాల ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. ఈ మేరకు సంబంధిత అధికారులు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు నిబంధనలను ప్రకటించారు.

విడతల వారీగా సాధికారత సంఘాల ఏర్పాటు

జిల్లాలోని ఆయా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు 40 వేల వరకు విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. విడతల వారీగా ఆయా పాఠశాలల్లో బాలికల సాధికారత కమిటీలు ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ప్రతీ తరగతి నుంచి సెక్షన్ల వారీగా ఇద్దరు విద్యార్థినులతో పాటు ఒక ఉపాధ్యాయురాలు, హెచ్ఎంతో కూడిన కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీ సదరు పాఠశాలల్లో ప్రతీనెల విద్యార్థినులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తోంది. కౌమార దశలో బాలికల్లో వచ్చే శారీరక మార్పుల గురించి తెలియజేయడంతో పాటు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పిస్తారు. లింగ సమానత్వంపై ప్రత్యేక శిక్షణ ఇస్తారు. బాల్య వివాహాలు నిరోధించడం, బాలికల హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇస్తారు. బాలురకు సైతం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. బాలికలు వేధింపులకు గురయితే వెంటనే స్పందించి ఫిర్యాదు చేసేలా భరోసా కల్పిస్తారు.


కమిటీలో సభ్యుల ఏర్పాటు ఇలా..

జిల్లా స్థాయి కమిటీలో కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. అధ్యక్షుడిగా పాఠశాల హెచ్ఎం, కన్వీనర్‌గా మహిళా ఉపాధ్యాయుని, సభ్యులుగా ప్రతీ తరగతిలోని ఇద్దరు బాలికలు ఉండనున్నారు. ఎక్స్‌టర్నల్ సభ్యులుగా స్థానిక పోలీసు స్టేషన్ చెందిన మహిళ కానిస్టేబుల్, షీటీం ఇన్‌చార్జ్ ఉంటారు. పాఠశాలల్లో అవసరం మేరకు పోలీసుల సహకారం ఉంటు ంది. బాలికల్లో ఆత్మవిశ్వాసం కల్పించేందుకు పోలీసులతో కలిసి పని చేసేలా అవగాహన కల్పిస్తారు. లైంగిక వేధింపులు, దూషణలు, బెదిరింపులు, ఈవ్‌టీజింగ్, అనుచిత ప్రవర్తన తదితర ఘటనలు జరిగినప్పుడు బాలికలు భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేసి రక్షణ పొందేలా చైతన్య పరుస్తారు. ఈ విషయంలో పాఠశాలల కమిటీలు స్థానిక పోలీసులకు వారధిగా పని చేయాలనేది ప్రధాన లక్ష్యం.



బీర్కూర్ మంజీరా నదిలో చెక్‌డ్యాం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఏ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
సంధ్య 35ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (ఒక్క రోజు)
శాంతి 70ఎంఎం ఏ/సి - నారాయణగూడ (ఒక్క రోజు)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో


సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల
ADVANCE BOOKING ON 9TH



సప్తగిరి 70ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND


అంజలి 70 - సికింద్రాబాద్	కుమార్ ఏ/సి - కాచిగూడ	విమల్ 70 - బాలానగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
ఎస్2 నోవు - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ		జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకట్రామ - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	పివిఆర్ ఏ/సి - నిజామాబాద్	దేవి 70ఏ/సి - జడ్చర్ల	జెమిని - మంచిర్యాల
ఎస్2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	PVN 70 - నల్గొండ	విక్టోరీ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మహాలక్ష్మి - గోదావరిఖని	కిన్నెర 70 - కోరుట్ల	శ్రీనివాస - మహబూబ్‌నగర్	కమల - సూర్యాపేట
ఆనంద్ - భూపాలపల్లి	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ - మెట్‌పల్లి	దేవి 70 - సిసిసి నస్పూర్	జహంగీర్ 70 - కోదాడ
శాంతి 70 - మరిపెడ	సినీమ్యాక్స్ - వికారాబాద్	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస - నర్సాపూర్	పార్థసారథి - కల్వకుర్తి
లక్ష్మి 70 ఏ/సి - తొర్రూర్	సంగీత ఏ/సి - పెద్దపల్లి	సుమ - మహబూబాబాద్	శ్రీదేవి 70 - కొత్తకోట	వెంకటరమణ 70 -
పరమేశ్వరి - కొత్తగూడెం	శారద ఏ/సి - పరిగి	శ్రీకృష్ణ 70 - మహబూబ్‌నగర్	కమల 70ఎంఎం - బైంసా	సిర్పూర్‌కాగజ్‌నగర్
శాంతి 70 - పాల్వంచ	విశ్వేశ్వర 70 - జమ్మికుంట	వెంకటేశ్వర 70 - గద్వాల్	విష్ణురామ - కోదాడ	మరియు
లక్ష్మి - మహబూబాబాద్	దీప - నిజామాబాద్	శ్రీమాధవి ఏ/సి - నిజా	వెంకటేశ్వర - కోదాడ	మీ అభిమాన థియేటర్లలో

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 2వ వారం

తగ్గించిన టికెట్ రేట్లతో **డెవిల్** చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్ టికెట్ రేటు - 150/-, మల్టీప్లెక్స్ రేటు - 175/- 250/-



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ/పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.30,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.45

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.10,4.30,7.10,10.40	ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15,6.30,10.30	మంత్రామాల్ - అత్తాపూర్ 10.20,1.15,4.30,10.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.05,4.05,7.50,10.45	గలేరియా - పంజాగుట్ట 1.20,7.00,10.10	సుధా - శాలిబండ 3.55,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.50,2.30,5.35,8.15,11.15	ఐకాన్ - హైటెక్‌సిటీ 12.25,7.00,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,4.30,11.10
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55,1.30,4.25,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 12.30,7.40,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.30,3.45,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.40,4.35,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.15,7.40,10.50	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 1.00,4.00,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.35,4.20,7.35,10.20	ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.10,1.10,7.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.00,4.00,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.55,1.35,4.45,7.35,10.35	అట్రియమ్ - గచ్చిబౌలి 1.05,7.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.20,7.50,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.40,4.35,7.30,10.30	ఎస్2 నోవు - మల్లాపూర్ 11.50,7.00,10.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.20,4.20,7.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50,7.30,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,1.45,4.45,7.45,10.45
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30	ఎం.పి మాల్ - కాచిగూడ 12.30,10.20	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.30,4.30,7.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.40,4.35,7.30,10.35	జిఎస్ఎమ్ - మదీనగూడ 12.25,3.30,6.35,9.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.50,7.00,10.10	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 12.45,3.50,7.00,10.00	టివోలి - సికింద్రాబాద్ 10.30,1.50,4.50,7.50,10.45
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25,1.05,7.40,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.35,3.40,6.45,9.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.10,7.45,10.35
ఆర్.కె. - బంజారాహిల్స్ 12.50,7.35,10.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,4.15,11.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.45,10.45
	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.00,7.50	

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15	మూవర్ 70 ఏ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30,6.30,9.30
కాస్మోస్ 70ఎంఎం - షేపేట్ 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 ఏ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	కృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.మం. ఏ/సి - శల్వాడ్ 11.30,2.30,6.30,9.30	శ్రీసాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	శ్రీ రమణ 35 - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15	మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఏ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

'విశ్వహిందూ పరిషత్ నుంచి ధన్‌పాల్ ఎమ్మెల్యేగా ఎదగడం సంతోషం'



మాట్లాడుతున్న యాదిరెడ్డి

నిజామాబాద్ అర్బన్, జనవరి 5: విశ్వహిందూ పరిషత్‌లో కార్యకర్త స్థాయి నుంచి ధన్‌పాల్ సూర్యనారాయణ ఎమ్మెల్యేగా ఎదగడం సంతోషకరమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి అన్నారు. శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ నివాసంలో ధన్‌పాల్‌కు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య ఉద్యమంలో ధన్‌పాల్ వీహెచ్‌పీ కార్యకర్తలను ముందుకు నడిపించారని ఆయన ఎమ్మెల్యేగా ఎదగడం సంతోషకరమన్నారు. ధన్‌పాల్ మాట్లాడుతూ వీహెచ్‌పీలో తన జీవితం ప్రారంభమైందని ఎంతో మంది త్యాగాల వల్ల నేడు అయోధ్య రామమందిరం పూర్తవుతుందని దానికి రాష్ట్ర కోకన్వీనర్‌గా తనను నియమించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్‌రెడ్డి, కృష్ణ, దినేష్, దాత్రిక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మలేషియాలో ఉపాధి కల్పిస్తామని చెప్పి మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవీపేట,జనవరి5: తనకు మలేషియాలో ఉపాధి కల్పిస్తామని చెప్పి తన వద్ద రూ.95వేలు తీసుకుని మోసం చేసిన ఆర్మూర్‌కు చెందిన లక్ష్మణ్, అతని మేనల్లుడు దేవరాజ్‌లపై చర్యలు తీసుకోవాలని మండలంలోనిలోని బినోలకు చెందిన బాగుల నరేష్ శుక్రవారం నవీపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మలేషియాలో ఉపాధి కల్పిస్తామని ఆర్మూర్‌కు చెందిన లక్ష్మణ్, మలేషియాలో ఉంటున్న అతని మేనల్లుడు దేవరాజ్‌లు తనను మోసం చేశారని బాధితుడు పేర్కొన్నాడు. తనకు మలేషియాలో ఉపాధి కల్పిస్తానని దేవరాజ్ తనకు ఫోన్‌లో తెలపడంతో అతని సూచన మేరకు ఆర్మూర్‌లో ఉంటున్న అతడి మేనమామ లక్ష్మణ్‌కు మార్చిలో తాను రూ.95వేల ఇచ్చినట్లు తెలిపారు. అదే నెలలో తనకు నకిలీ వీసా ఇప్పించి మలేషియా పంపించారని, అక్కడ ఉపాధి లేకపోగా తినడానికి తిండి కూడా దొరకలేదని వాపోయడు. అక్కడ ఆరు మాసాల పాటు తాను నరకయాతన పడ్డానని, రూ.లక్ష అప్పు చేసి మూడు మాసాల క్రితం స్వగ్రామానికి చేరుకున్నట్లు బాధితుడు తెలిపాడు. మామ, అల్లుళ్లు కలిసి తనతో పాటు జిల్లాలో మరో 30మందిని ఇదే విధంగా మోసం చేశారని బాధితుడు ఆరోపించాడు. వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ నవీపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఈ విషయంపై ఎస్‌ఐ యాదగిరి గౌడ్‌ను వివరణ కోరగా బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి : షబ్బీర్ అలీ



నగరంలో ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న షబ్బీర్ అలీ

నిజామాబాద్ అర్బన్, జనవరి 5: ప్రజాపాలన కార్యక్రమం ద్వారా పేదలకు లాభం జరుగుతుందని, అందువల్లే ప్రభుత్వం అభయహస్తం దరఖాస్తులను స్వీకరిస్తోందని, ఇది ప్రజల ప్రభుత్వమని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించి ప్రజాపాలన దరఖాస్తుల తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ప్రజల దగ్గరికి వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. అర్హత కలిగిన వారంతా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. గత ప్రభుత్వం లాగా తమ పార్టీలోకి వస్తేనే ఇళ్లు, పెన్షన్ ఇస్తామనే అంతా నీచమైన ఆలోచనలు తమకు లేవన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పేదలకు పంచిన భూములను బీఆర్‌ఎస్ నేతలు గుంజుకున్నారన్నారు. జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని అవసరమైతే దీన్ని ఇంకా పొడగించడం లేదా నిరంతరంగా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ మకరంద్‌తో కలిసి పలు డివిజన్‌లను ఆయన పర్యటించారు. ప్రజాపాలన తీరుతెన్నులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నగర అధ్యక్షుడు కేశవేణు, నాయకులు భక్తవత్సలం, రత్నాకర్, గడుగు రోహిత్, సుభాష్‌జాదవ్, జావిద్ అక్రమ్, దయాకర్‌గౌడ్, పంచరెడ్డి చరణ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు అకర్షితులై పార్టీలోకి వలసలు : భూపతిరెడ్డి

డిచ్‌పల్లి, జనవరి 5: రాబోవు రోజుల్లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఇతర రాజకీయ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చాలా ప్రజాప్రతినిధులు సిద్ధంగా ఉన్నారని రూరల్ ఎమ్మెల్యే డా. రేకుల పల్లి భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్ ఎంపీటీసీ కుర్రి రామకృష్ణ, యానంపల్లి ఎంపీటీసీ గణేశ్ బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటికే మండలంలోని పలువురు ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేపథ్యంలో మరో వారంలో డిచ్‌పల్లి ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కసారత్తు జరుగుతోంది. ఎంపీపీ,వైస్ ఎంపీపీల పై ఉన్న వ్యతిరేకతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఎంపీపీ స్థానం కాంగ్రెస్ దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం ఉన్న ఎంపీపీ, వైస్ ఎంపీపీలు గతంలో బీఆర్‌ఎస్‌లో గెలిచి బీజేపీలో కొనసాగుతున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన డిచ్‌పల్లి సొసైటీ డైరెక్టర్‌లు

ఇది వరకు బీఆర్‌ఎస్‌లో కొనసాగిన డిచ్‌పల్లి విండో డైరెక్టర్‌లు పదవి కాలం ముగియనుండడంతో శుక్రవారం బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు వేసి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన విండో డైరెక్టర్‌లలో రామచంద్రగౌడ్, నరహరి, దాసరి రాము, లక్ష్మణ్, స్వామి ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ముప్పగంగారెడ్డి, పొలసానిశ్రీనివాస్, కంచెట్టి గంగాధర్, అమృతాపూర్ గంగాధర్, డా.షాదుల్లా, పాల్గొన్నారు. ఈ నెల 23న విండో ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టిన విండో డైరెక్టర్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్‌ఎస్‌నాయకుల్లో ఆందోళన మొదలైంది.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి

ఇందల్వాయి, జనవరి 5: మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన మహ్మద్ ముస్తాక్ అనే వ్యక్తి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ధర్పల్లి మాజీ ఎంపీపీ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి రూ.10వేల ఆర్థిక సహాయంతో పాటు క్వింటాలు బియ్యం అందజేశారు. ముస్తాక్ కుటుంబం ఆర్థికంగా చాలా వెనకబడి ఉందని అతనికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నట్లు తెలిపారు. కుటుంబ పెద్ద ముస్తాక్ మృతి చెందడంతో ఆడపిల్లలను పెంచి చదివించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ముస్లిం మత పెద్దలు ఇమ్మడిగోపి దృష్టికి తీసుకెళ్లడంతో శుక్రవారం బాధిత కుటుంబానికి తనవంతు సహాయం అందజేశారు. తమకు ఆర్థిక సహాయం చేసిన గోపికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు సయ్యాజి, అజీజ్, అబ్దుల్, చాంద్ పాషా, గోపిరెడ్డి, యుగేందర్, శ్రీనివాస్, షఫర్, తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు

సుభాష్‌నగర్, జనవరి 5: జాతీయ స్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీలకు జిల్లా క్రీడాకారిణి మానస ఎంపికైనట్లు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్యామ్ తెలిపారు. సికింద్రాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మానస తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. మహారాష్ట్రలో ఈనెల 6 నుంచి 11 వరకు జాతీయ స్థాయి పోటీల్లో మానస ప్రాతినిధ్యం వహిస్తుందని అన్నారు.

ఇందల్వాయి: ఇందల్వాయి జడ్పీహెచ్‌ఎస్‌లో 9వ తరగతి విద్యార్థి బానోత్ విష్ణు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం భాగ్యలక్ష్మి తెలిపారు. అండర్-17 స్థాయి కబడ్డీ పోటీలు జనవరి 7 నుంచి 11వ తేదీ వరకు కామారెడ్డిలో జరుగనున్నాయని ఈ పోటీలలో దేశవ్యాప్తంగా 44 బాలుర జట్లు పాల్గొననున్నట్లు తెలిపారు.

ఆర్మూర్‌టౌన్: ఈనెల 9నుంచి 13వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగే జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలకు క్రీడాకారిణిలు ఎంపికైనట్లు జిల్లా టెన్నికాయిట్ ప్రతినిధులు మల్లేష్‌గౌడ్, భూపతి తెలిపారు. జిల్లా క్రీడాకారిణిలు త్రిష, ప్రసజ్ఞ, నవనీత, ఉమారాణిలు తెలంగాణ మహిళ సింగిల్ జట్టుకు ఎంపిక కావడం పలువురు వారిని అభినందించారు.

డిచ్‌పల్లి: 67వ స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి పోటీలకు మిట్టపల్లి పాఠశాల క్రీడాకారిని జమున ఎంపికైనట్లు హెచ్‌ఎం సుశీల్ కుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సంగీత్ రావు తెలిపారు. డిసెంబరు 21 నుంచి 23 వరకు నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ అండర్ -17 పోటీల్లో జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి గంగాజమున జిల్లా జట్టు తరపున బంగారు పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించి ఈ నెల 10నుంచి 15వరకు రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారినిని అభినందించి సన్మానించారు.



భిక్కనూరు సౌత్‌క్యాంపస్‌లో భూమిపూజ చేస్తున్న దృశ్యం

మాతృభూమి అభివృద్ధి కోసమే ప్రత్యక్ష రాజకీయాల్లోకి..

- భిక్కనూరు సౌత్ క్యాంపస్‌లో వేదిక నిర్మాణానికి భూమిపూజలో ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి

భిక్కనూరు, జనవరి5: చాలా పార్టీలు తనను రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానించినా వెళ్లలేదని, తాను పుట్టిన మాతృభూమికి తనవంతు దేదైనా మంచి చేయాలనే తపనతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని ప్రముఖ శాస్త్ర వేత్త పైడి ఎల్లారెడ్డి అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండలం బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.8 లక్షలతో నిర్మించ తలపెట్టిన వేదిక (ఓ పెన్ డయాస్) నిర్మాణానికి ఆయన టీయూ రిజిస్ట్రార్ యాదగిరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతోపాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. అన్ని వసతులున్న భిక్కనూరు సౌత్‌క్యాంపస్‌ను యూనివర్సిటీగా మార్చాలని, అందుకు తాను కృషిచేస్తానని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి ఎంపీగా పోటీచేసేందుకు ప్రముఖ పార్టీతో చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. అనంతరం రిజిస్ట్రార్ యాదగిరి మాట్లా డారు. అనంతరం ఎల్లారెడ్డిని, రిజిస్ట్రార్ యాదగిరిని క్యాంపస్ సిబ్బంది స న్మానించారు. కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్, ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఆర్వో సరిత, స్కాలర్స్ సంతోష్‌గౌడ్, రాహుల్, నా యకులు నాగర్తి చిన్న చంద్రారెడ్డి, క్యాంపస్ సిబ్బంది పాల్గొన్నారు.

'ఉన్నతి' లక్ష్యాలను సాధిద్దాం..

నిజాంసాగర్, జనవరి5: ఉన్నతి కార్యక్రమం లక్ష్యాలను సాధిద్దామని కాం ప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాంచందర్ అన్నారు. శుక్రవారం నిజాంసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి అమర్ సింగ్ మాట్లాడుతూ పదో తరగతి విద్యా ర్థులకు సంబంధించిన కార్యక్రమం లక్ష్యాన్ని విజయవంతం చేయాలన్నారు. లైబ్రరీ పీరియడ్‌ను సక్రమంగా వినియోగించుకోవాలని, సైన్స్ ల్యాబ్‌ను, మ్యాథ్స్ ల్యాబ్‌ను వినియోగించుకుని విద్యార్థులను అన్ని నైపుణ్యాలలో ప్రా వీణ్యం సంపాదించడానికి కృషిచేయాలన్నారు.

ఉచితంగా డ్రోన్ ఆపరేటింగ్ శిక్షణ

బీర్కూర్, జనవరి5: బీర్కూర్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో కస్టమ్ హై రింగ్ సెంటర్ డ్రోన్ ఆపరేటింగ్ శిక్షణ ఉచితంగా ఇప్పిస్తున్నామని ఐకేపీ ఏపీఎం గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు డ్వాక్రా గ్రూప్ మండల సమాఖ్య భవనంలో తమపేర్లను నమోదు చేసు కోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఎన్ఆర్ఎల్ఎం హైదరాబాద్‌లో వారం రోజులు డ్రోన్ ఆపరేటర్ ఉచిత శిక్షణ ఇప్పిస్తామని, 18 నుంచి 30 ఏళ్ల లోపు గల మహిళలు తన పేర్లు మండల సమాఖ్యలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

గణిత సెమినార్‌కు ఇద్దరు ఉపాధ్యాయుల ఎంపిక

కమ్మర్‌పల్లి, జనవరి 5: రాష్ట్ర సెమినార్‌కు కమ్మర్‌పల్లి మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపికైనట్లు ఎంఈవో ఆంధ్రయ్య తెలిపారు. మండలంలోని కోనాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చౌడారపు రాంప్రసాద్, గణిత ఉపాధ్యాయుడు సతీష్ రెడ్డి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన కమ్మర్‌పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల మండలాల గణిత ఉపాధ్యాయుల సంయుక్త సమావేశంలో ఉపాధ్యాయులను సన్మానించారు. జిల్లా గణిత ఫోరం అధ్యక్షుడు కాంతరావు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ధర్మేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, నోడల్ అధికారి గంగాధర్, హసాకొత్తూర్ హెచ్‌ఎం డీఎల్‌ఎన్ చారి, ప్రతినిధులు కృష్ణ కుమార్, దేవానంద్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

డిచ్‌పల్లి, జనవరి 5 :క్రీడల్లో గెలుపోటములు సహజమని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మనోజ్ కుమార్ అన్నారు. శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్, స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏబీవీపీ ప్రతినిధులు శివా, నాగరాజు, సాయికుమార్, అమృత్‌చారి, ప్రమోద్, సింహాద్రి, నర్సింహ, పాల్గొన్నారు.

వర్సిటీ సమస్యలపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక

డిచ్‌పల్లి, జనవరి 5: తెలంగాణ యూనివర్సిటీలోని విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించబోతున్నట్లు ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వర్సిటీలో ఉన్న నిధుల సమస్య, బోధన, బోధనేతర సిబ్బంది సమస్య, అవినీతి అక్రమాల విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ ప్రతినిధులు మహేశ్, రాజేందర్, సాగర్ నాయక్, పాల్గొన్నారు.

అర్గుల్‌లో బంగారు గొలుసు చోరీ

జక్రాన్‌పల్లి, జనవరి5: మండలంలోని అర్గుల్ గ్రామంలో వెంకటేశ్వరకాలనీ సమీపంలో 44వ జాతీయరహదారిపై ఓ మహిళ మెడలో నుంచి గుర్తుతెలియని దుండగులు రెండు తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లారని ఎస్సై తిరుపతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం వెంకటేశ్వరకాలనీకి చెందిన సువర్ణ అర్గుల్‌లోని బీడీ కర్ఖానకు వెళ్లేందుకు రహదారిపై ఆటో కోసం వేచి చూస్తోంది. ఇంతలో బైక్‌పై ఇద్దరు దుండగులు వెనుక నుంచి సువర్ణ మెడలోంచి బంగారు గొలుసులను లాక్కొని పారిపోయారు. అలాగే నల్లగుట్ట తండా గ్రామం నుంచి జక్రాన్‌పల్లికి ఇద్దరు మహిళలు వెళ్తుండగా గుర్తుతెలియని దుండగులు బైక్‌పై వెనుక నుంచి వచ్చి బంగారు గొలుసులను తెంపేందుకు యత్నిస్తుండగా అరుపులు, కేకలు వేయడంతో దుండగులు పారిపోయారు. సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

మల్లారం అటవీప్రాంతంలో యువకుడి మృతదేహం

నిజామాబాద్ రూరల్, జనవరి 5: రూరల్ మండలం మల్లారం అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. రూరల్ ఎస్‌హెచ్‌వో మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. రూరల్ మండలం మల్లారం గండిలోని అటవీ ప్రాంతంలోని పెద్ద బండరాయి చాటున ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతుడి వయస్సు 35-40 సంవత్సరాల మధ్య ఉంటుందని తెలిపారు. ఘటనాస్థలిలో మద్యం సీసాలు ఉన్నాయి. అటవీప్రాంతంలో దావత్ చేసుకున్న తర్వాత జరిగిన ఘర్షణలో ఈ హత్య జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు. రూరల్ ఎస్‌హెచ్‌వో మహేష్, సీఐ వెంకటనారాయణ క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్ తెప్పించి చుట్టపక్కల గాలించారు. అయినా ఆనవాళ్లు లభించలేదు. మృతుడి చేతిపై గాయత్రి అనే పచ్చబొట్టు మినహా ఇతర వివరాలు లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు. మృతుడికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు 8712659849, 8712659847 నెంబర్‌లకు సమాచారం అందించాలని రూరల్ సీఐ వెంకటనారాయణ తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

రెంజల్,జనవరి5: మండలంలోని వీరన్నగుట్ట తండాకు చెందిన రత్నవత్ కృష్ణ(39) జీవితంపై విరక్తి చెందిన ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వీరన్నగుట్ట తండాకు చెందిన రత్నవత్ కృష్ణకు నవీపేట మండలం ఫకీరాబాద్ గ్రామానికి చెందిన నందును 15ఏళ్ల కిందట వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు అరవింద్(14), ఆది(12) ఉన్నారు. కొంత కాలంగా కృష్ణ హైదరాబాద్ నగరంలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. డిసెంబర్ 31వ తేదీన ఇంటికి వచ్చిన కృష్ణ భార్య నందతో గొడవ పడ్డాడు. గురువారం ఉదయం మళ్లీ గొడవ జరగడంతో తన చిన్న కుమారుడిని తీసుకుని నంద పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్థాపానికి గురైన కృష్ణ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇనుప రాడ్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తలుపులు మూసి ఉండడంతో గమనించిన సోదరుడు వెళ్లి చూసే సరికి కృష్ణ వేలాడుతున్నట్లు చెప్పడంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

ట్రాక్టర్ తలకిందులై డ్రైవర్ మృతి

నిజాంసాగర్(మహ్మద్‌నగర్), జనవరి5: మహ్మద్‌నగర్ మండలం గున్కు ల్ గ్రామశివారులో శుక్రవారం ట్రాక్టర్ తలకిందులై డ్రైవర్ మృతిచెందాడు. నిజాంసాగర్ పోలీసుల వివరాల ప్రకారం.. గున్కుల్ గ్రామానికి చెందిన రాయకుని అనిల్ (22) తన మేనమామ సాయిరాం ట్రాక్టర్ నడుపుతున్నాడు. శుక్రవారం అనిల్ పొలం దున్ని నర్వ రాములు పొలంలో నుంచి బయటికి వస్తున్నాడు. పక్క పొలంలోని శ్రీనివాస్‌గౌడ్‌కు చెందిన ట్రాక్టర్ గట్టుపైకి ఎక్కకపోవడంతో ట్రాక్టర్‌ను పైకి ఎక్కిస్తానని చెప్పి అనీల్ ట్రాక్టర్ ఎక్కగా ట్రాక్టర్ ఒక్కసారిగా తలకిందులవడంతో డ్రైవర్ సీట్‌లో ఉన్న అనిల్ ట్రాక్టర్ కింద పడి అనిల్ మృతిచెందాడు. మృతుడి తల్లి సాయవ్వ ఫిర్యాదుమేరకు పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు బాన్సువాడకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

వర్ని,జనవరి5: చందూర్ మండలం ఘన్‌పూర్ గ్రామానికి చెందిన దాసరి రమేష్(40)అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్‌ఐ కృష్ణ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 4వ తేదీన రమేష్ ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయాడు. అతడి సోదరుడు దాసరి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్‌ఐ పేర్కొన్నారు.

మట్కా నిర్వాహకుడి అరెస్టు

ఖిల్లా, జనవరి 5: నగరంలోని ఒకటో టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని కోజాకాలనికి చెందిన సయ్యద్ సాజిద్ అనే వ్యక్తి ఇంట్లో ఆన్‌లైన్‌లో మట్కా నిర్వహిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌బాబు తెలిపారు. పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం సయ్యద్ సాజిద్ ఇంట్లో తనిఖీ చేసి అతడి వద్ద నుంచి రూ.7600 నగదు, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదుకు ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మోర్తాడ్, జనవరి5 : మండలంలోని పాలెం శివారులో శుక్రవారం సాయంత్రం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిట్ల మల్లేష్(35) అనే యువకుడు మృతి చెందాడని ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం పాలెం నుంచి మోర్తాడ్ వైపు వస్తుడగా సబ్‌స్టేషన్ వద్ద కల్వర్టుకు ఢీకొని బురదలో చొచ్చుకు పోవడంతో ఊపిరాడక మృతి చెందడని ఎస్సై తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

మొరం టిప్పర్ పట్టివేత

నవీపేట,జనవరి5: మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని ఫకీరాబాద్ నుంచి రెంజల్ మండలం తాడ్‌బిలోలికి అక్రమంగా తరలిస్తున్న మొరం టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. గ్రామ శివారు నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్నారనే విషయాన్ని స్థానికులు పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించడంతో మొరం టిప్పర్, మరో ఖాళీ టిప్పర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.


దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే, పక్కన కలెక్టర్


నసురుల్లాబాద్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే


తాడ్వాయిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీడీవో

ఆరు గ్యారెంటీల అమలుకే దరఖాస్తుల స్వీకరణ

● ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

సదాశివనగర్, జనవరి5: ఆరుగ్యారెంటీలను అందించేందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. మండలంలోని తిర్మన్‌పల్లిలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ పాలన అందించాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజలవద్దకే వెళ్లి దరఖాస్తులను స్వీకరిస్తోందని అన్నారు. ప్రజలు దళారులను ఆశ్రయించొద్దని, అధికారులు నిజాయితీగా పనిచేయాలని తెలిపారు. కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను 7తేది నుంచి ఆన్‌లైన్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ చంద్రమోహన్, సర్పంచ్ బాల్‌రెడ్డి, ఎంపీటీసీ భైరవరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

● అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..

ఎల్లారెడ్డి: అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమ ఫలాలు అందడం ప్రభుత్వ లక్ష్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో దరఖాస్తు సేకరణ కేంద్రాలు పరిశీలించి అక్కడ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజల వద్దన పాలన కాంగ్రెస్ పార్టీ నినాదమని ఆరుగ్యారెంటికార్డులను మేనిఫెస్టోలో పెట్టడంతోపాటు రెండురోజుల్లోనే రెండు సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. అర్హులైన ప్రతీఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఏమైన ఇబ్బందులు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిబాబా, గోపికృష్ణ, గఫర్, రవి తదితరులు పాల్గొన్నారు.

● అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

నసురుల్లాబాద్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాల్లో భాగంగా ఆరుగ్యారెంటీపథకాల కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్ క్యాంప్, కాంశెట్టిపల్లి గ్రామాలలో ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాము, అధికారులు తహసీల్దార్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ బావయ్య, ఆర్ఐ హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

● మూడు గ్రామాల్లో ప్రజాపాలన

నాగిరెడ్డిపేట: మండలంలోని మూడుగ్రామాల్లో శుక్రవారం అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అభయహస్తం గ్యారెంటీ పథకాల కోసం మండలంలోని మాటూర్, జప్తి జానకంపల్లి, పోచారం నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, ఎంపీపీ రాజ్‌దాస్, సర్పంచ్‌లు కృష్ణారెడ్డి, సాయిలు, విజిత, తహసీల్దార్ మహేందర్‌కుమార్, ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

● ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన: ఎంపీపీ

భిక్కనూరు: ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన వస్తోందని భిక్కనూరు ఎంపీపీ గాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుర్జకుంట, సిద్ధరామేశ్వరనగర్, అంతంపల్లి, లక్ష్మీదేవునిపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అన్నింటిని వీలైనంత తొందరగా అమలు చేసి తీరుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనంత్‌రావు, తహసీల్దార్ శివప్రసాద్, ఆయాగ్రామాల సర్పంచ్‌లు మనోహర, శ్రీనివాస్, సుమలత, మధుమోహన్‌రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

● ప్రజలు ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

తాడ్వాయి: ప్రజలు ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజ్‌వీర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లి, దేవాయిపల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతీ కుటుంబం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని తెలిపారు. దరఖాస్తులను బయట కొనొద్దని చెప్పారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు ఇందిరా, రాజయ్యరాణి తదితరులు పాల్గొన్నారు.


బాన్సువాడలో అభయహస్తం దరఖాస్తును స్వీకరిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్

● అర్హులైన ప్రతీ ఒక్కరికి గ్యారెంటీ పథకాలు..

రాజంపేట: మండలంలోని శివాయిపల్లి గుడితండా గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని సర్పంచ్‌లు ప్రారంభించినట్లు ప్రత్యేక అధికారులు తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు. అర్హులైన ప్రతీఒక్కరికి ఆరుగ్యారెంటీ పథకాల ద్వారా లబ్ధి చేకుర్చాలని ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ విఠల్‌రెడ్డి, ఎంపీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శి అరుణ్ పాల్గొన్నారు.

● 12,068 దరఖాస్తులు స్వీకరించాం..: ఊ

సదాశివనగర్: ప్రజాపాలన కార్యక్రమంలో 12,067 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో లక్ష్మీ శుక్రవారం తెలిపారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో డిసెంబరు 28 నుంచి శుక్రవారం సాయంత్రం వరకు దరఖాస్తులు స్వీకరించామని చెప్పారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు ఫారాలను నింపి సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందించాలని సూచించారు. దరఖాస్తు ఫారాలను ఎక్కడా కొనుగోలు చేయొద్దని సూచించారు. దరఖాస్తు ఫారాలను విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


కిష్టాపూర్‌లో చేపల యూనిట్‌ను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

రైతులు చేపల పెంపకంపై దృష్టిపెట్టాలి

● డీఆర్‌డీవో సాయన్న

బీర్కూర్, జనవరి5: రైతులు పంటలు సాగుచేయడంతో పాటు చేపల పెంపకంపై దృష్టిసారించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్‌డీవో సాయన్న సూచించారు. శుక్రవారం ఆయన బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన చేపల యూనిట్‌ను పరిశీలించారు. లబ్ధిదారులు సోము పద్మ సంజీవ్‌లతో మాట్లాడారు. చేపల పెంపకానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చేపల యూనిట్ పక్కనఖాళీ స్థలంలో తీగ జాతికూరగాయాలు పెంపకం చేయాలని సూచించారు. అనంతరం బీర్కూర్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన యూనిట్ స్థలం పరిశీలించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, ఏపీవో అక్మల్, సురేష్, సీసీఎస్ మహేందర్, నాగలక్ష్మీ, అంజయ్య, అనురాధ ఉన్నారు.

యువతులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి టౌన్, జనవరి5: యువతులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని హిందూవాహిని తెలంగాణ రాష్ట్ర సంయోజక్ ఉప్పల రాజన్న అన్నారు. యువతులను ఇబ్బందులకు గురిచేస్తున్న విషయంపై శుక్రవారం జిల్లా ఎస్‌పీ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలల వద్ద కొంతమంది యువకులు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ హిందూ యువతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కళాశాలల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా లవ్‌జీహాద్‌లో భాగంగా ప్రేమపేరుతో మోసం చేస్తే సహించేది లేదని అన్నారు. పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుని యువతులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సంయోజక్ సాయికిరణ్, తరుణ్, వంశీ, సాయితేజ, భరత్ తదితర హిందూవాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

రాజంపేట, జనవరి 5: మండలంలోని ఆర్గొండ, ఇనాంతండా, పలు గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్‌నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందించారు. గ్రామాలలో నెలకొన్ని ఉన్న సమస్యలను వివరించారు. వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో నాయకులు సంజీవులు, శివయ్య, లక్ష్మన్, రాజురమేష్, నారాయణ, రవి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఒత్తిడికి గురిచేయొద్దు

కామారెడ్డి టౌన్, జనవరి 5: ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకుండా చూడాలని ఏబీవీపీ నాయకులు ఎంఈవో ఎల్లయ్యకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 8.30 నుంచి సాయంత్రం 6.30 వరకు విచ్చలవిడిగా పాఠశాలలు నడుపుతూ పదోతరగతి విద్యార్థులను మానసికంగా ఒత్తిడికి గురిచేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలకు నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సంజయ్, భాను, యశ్వంత్,ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.


ఎంఈవో ఎల్లయ్యకు వినతిపత్రం అందిస్తున్న ఏబీవీపీ నాయకులు


ఎల్లారెడ్డి తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మహేందర్

కామారెడ్డి తహసీల్దార్‌గా జనార్దన్ బాధ్యతల స్వీకరణ

కామారెడ్డిటౌన్, జనవరి5: కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్ బాధ్యతలను స్వీకరించారు. బీర్కూర్ తహసీల్దార్‌గా పనిచేసి బదిలీపై కామారెడ్డికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ లత బీర్కూర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల అమలుకు కృషిచేస్తానని పేర్కొన్నారు.

● ఎల్లారెడ్డి తహసీల్దార్‌గా మహేందర్..

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి తహసీల్ధార్‌గా అల్లం మహేందర్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ సురేష్ నాగిరెడ్డిపేట మండలానికి బదిలీఅయ్యారు. నాగిరెడ్డిపేట మండలం నుంచి ఎల్లారెడ్డికి మహేందర్ బదిలీ అయినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు.

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి


దివ్యాంగ విద్యార్థుల పాఠశాలను పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

రామారెడ్డి, జనవరి5: మండల కేంద్రంలోని దివ్యాంగుల పాఠశాలను జిల్లా సహిత విద్యా సమన్వయకర్త శ్రీపతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డీఆర్‌డీఏ బాబయ్య తనిఖీలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని విద్యాబోధనలు చేయాలన్నారు. సెంటర్‌కు వచ్చినటువంటి దివ్యాంగ విద్యార్థులకు అందుతున్న సేవలను గుర్చి అడిగి తెలుసుకుని విద్యార్థులకు ఎలాంటి చేయూత అందించాలనే దానిపై వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులకు బోధన అందిస్తున్నటువంటి ప్రత్యేక ఉపాధ్యాయులు రమేష్, సృజన, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, సీఆర్‌పీలు మహమూద్, సురేఖ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అజీముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

భవిత పాఠశాల ఆకస్మిక తనిఖీ

భిక్కనూరు, జనవరి5: మండలకేంద్రంలోని భవిత పాఠశాలను శుక్రవారం డిజేబుల్ వెల్ఫేర్ ఆఫీసర్ బావయ్య, సెక్టోరియల్ అధికారి శ్రీపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను వారు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంతమందికి సదరం అవసముందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి నరేష్, సీనియర్ అసిస్టెంట్ భరత్, ఐఏఆర్పీలు మహేందర్, శ్యాంరాజు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

ఎంపీ సోదరుడి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే

నిజాంసాగర్, జనవరి 5: పార్లమెంట్ సభ్యుడు బీబీ పాటిల్ సోదరుడి కుమార్తె వివాహ వేడుకలు శుక్రవారం నిజామాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యేను ఎంపీ బీబీ పాటిల్ మర్యాద పూర్వకంగా శాలువా, టోపీతో సన్మానించారు. ఈ వివాహ వేడుకల్లో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.


వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంత్‌రావు